ప్రభాత
తెలుగు దినపత్రిక
jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 144
పేజీలు : 4
వెల : 4
మల్కాజిగిరి
గురువారం, 14-12-2023

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్ లో నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలను కుంటున్నారా?
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com,
www.jayabheridaily.com
Call me: 9391 544 889
JB TV జయభేరి

## జయభేరి అక్షర తూటా



పౌరసరఫరా శాఖలో నిధులు లేవట...

కేంద్ర ప్రభుత్వం గరీబ్ యోజన కింద
ఐదు కిలోల బియ్యమే ఇస్తుంది

రాష్ట్ర ప్రభుత్వం ఒక కిలో ఇస్తుంది..

నిధులన్నీ ఎక్కడ పోయాయి!?

కొత్త కార్డుల సంగతి 100 రోజుల్లో చేస్తారట..

ఎంతైనా 6 గ్యారంటీలు 100 రోజులు..

...కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్

మీ మాటల తూటాలను మాకు పంపండి...
మా 'జయభేరి అక్షర తుటా' తో జతవుతుంది.
+91 9391 544 889

'జయభేరి' కౌంటర్ విత్ కడారి కామెంట్స్ ... 2 లో





2 లో

## ఆడవాళ్ళతోనే బస్సులు ఫుల్



3 లో

## రాష్ట్రప్రతి రాకకు ముందస్తు ఏర్పాట్లు



# లోకసభలో భద్రతా వైఫల్యం

లోక్ సభలో టీయర్ గ్యాస్
జీరో అవర్లో జరిగిన ఘటన
గ్యాలరీ నుంచి లోక్ సభ ఛాంబర్లోకి
ఇద్దరు ఆగంతకుల అలజడి
ఆగంతుకడ్ని పట్టుకున్న గోరంట్ల
అదుపులో ఇద్దరు నిందితులు
సరిగ్గా 22 ఏళ్ల క్రితం...
ఖలీస్తాన్ ఉగ్రవాదుల పనేనా

లోక్సభ విజిటర్స్ గ్యాలరీ నుంచి సభలోకి దూకిన నిందితులు నీలం కౌర్, అమోల్ షిండేగా పోలీసులు గుర్తించారు. షూస్లో టియర్ గ్యాస్ షెల్స్ పెట్టుకెళ్లి సభలో విసిరారు. నియంతృత్వం ఇక చెల్లదు అంటూ నినాదాలు చేసారు. అప్రమత్తమయిన భద్రతా సిబ్బంది ఇద్దర్ని అదుపులోకి తీసుకున్నారు. 2001లో ఇదే రోజు పార్లమెంట్పై ఉగ్ర దాడి జరిగింది. తాజా ఘటనతో ఢిల్లీ పోలీసులు, కేంద్ర దర్యాప్తు సంస్థలు రంగంలోకి దిగాయి...

## కిక్కు దిగాలి

### తెలంగాణలో లక్ష బెల్ట్ షాపులు క్లోజ్



జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం సంచలన నిర్ణయాలే దిశగా అడుగులు వేస్తుంది. బెల్ట్ షాపులను క్లోజ్ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. గ్రామాల్లోని బెల్ట్ షాపులతో యువత మద్యానికి బానిస అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రంలోని బెల్ట్ షాపుల క్లోజ్ కు ప్రణాళికలు చేస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఎక్సైజ్ శాఖ అధికారులు గ్రౌండ్ వర్క్ చేస్తున్నారు. రాష్ట్రంలో బెల్ట్ షాపులను క్లోజ్ చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పొందుపరిచింది. మేనిఫెస్టోలో పెట్టినట్లుగానే రాష్ట్రంలో బెల్ట్ షాపులను క్లోజ్ చేసేందుకు కసరత్తు ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 2 వేల 620 వైన్స్ లు ఉన్నాయి వైన్స్ షాపులకు అనుబంధంగా గ్రామాల్లో లక్షకు పైగా బెల్ట్ షాపులు ఉన్నాయి. తెలంగాణలో మొత్తం 12 వేల 769 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఒక్కో గ్రామంలో 6 నుంచి 10 కి పైగా బెల్ట్ షాపులున్నాయి. ఈ లెక్కన యావరేజ్ గా చూస్తే రాష్ట్రంలో లక్ష 10 వేలకు పైగా బెల్ట్ షాపులన్నాయి. 24 గంటల పాటు బెల్ట్ షాపుల్లో లిక్కర్ ను అమ్ముతుండటం, రాష్ట్రంలోని యువత ఎక్కువగా మద్యానికి బానిసగా మారటం, అనాధికారికంగా బెల్ట్ షాపు యాజమానులు దందా చేస్తున్నారన్న ఆరోపణలతో బెల్ట్ షాపులు క్లోజ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బెల్ట్ షాపు లు క్లోజ్ చేయకుంటే వారిపై కేసులు పెట్టేలా ఎక్సైజ్ శాఖ కసరత్తు చేస్తుంది. లిక్కర్సేల్స్ద్వారా ప్రభుత్వానికి ఏటా రూ.36 వేల కోట్ల ఆదాయం వస్తోంది. ఇటీవల ఎన్నికల కోడ్వల్ల బెల్టుషాపులు బంద్చేశారు. కొత్త లైసెన్సీల వ్యాపారం డిసెంబర్ 1 నుంచి మొదలైంది. కాబట్టి మళ్లీ కొత్తగా బెల్టుషాపులతో అగ్రిమెంట్లు జరుగుతున్నాయి. హోల్సేల్, రిటైల్పేరుతో రెండు రకాల లిక్కర్దందా నడుస్తోంది. గ్రామాల్లో బెల్టుషాపులు తీసేస్తే ప్రభుత్వానికి ఏటా సుమారు రూ.16 వేల కోట్ల ఆదాయం తగ్గొచ్చని ఎక్సైజ్శాఖ అంచానా వేస్తుంది.


## స్పీకర్ గా గడ్డం ప్రసాదరావు



జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 13

తెలంగాణ శాసనసభా స్పీకర్గా నామినేషన్ వేశారు గడ్డం ప్రసాద్కుమార్. ఈ ఎన్నికల్లో ఆయన వికారాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. కాంగ్రెస్కు కావాల్సిన బలం ఉన్నందున స్పీకర్గా గడ్డం ప్రసాద్ ఎన్నిక లాంఛనం కానుంది. మూడుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా అనుభవం ఉన్నందున స్పీకర్ పదవిని గడ్డం ప్రసాద్ సమర్థవంతంగా నిర్వహిస్తారని భావిస్తోంది కాంగ్రెస్.తెలంగాణ శాసనసభా స్పీకర్గా నామినేషన్ వేశారు గడ్డం ప్రసాద్కుమార్. ఈ ఎన్నికల్లో ఆయన వికారాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. కాంగ్రెస్కు కావాల్సిన బలం ఉన్నందున స్పీకర్గా గడ్డం ప్రసాద్ ఎన్నిక లాంఛనం కానుంది.అధికార కాంగ్రెస్ పార్టీకి 64మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఇది, సాధారణ మెజారిటీ కావడంతో సభా నిర్వహణ అత్యంత కీలకం కాబోతోంది. మూడుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా అనుభవం ఉన్నందున స్పీకర్ పదవిని గడ్డం ప్రసాద్ సమర్థవంతంగా నిర్వహిస్తారని భావిస్తోంది కాంగ్రెస్. గురువారం అసెంబ్లీ ప్రారంభమయ్యాక స్పీకర్ ఎన్నిక ఉంటుంది. స్పీకర్ ఎన్నికకు ప్రతిపక్షాలు మద్దతు ప్రకటించిన నేపథ్యంలో గడ్డం ప్రసాద్ ఎన్నిక ఏకగ్రీవం. ఇక, ఎల్లుండి ఉభయసభలనుద్దేశించి గవర్నర్ ప్రసంగం ఉంటుంది. డిసెంబర్ 16న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలపనుంది తెలంగాణ శాసనసభ.

## శబరిమలై దర్శనానికి 20 గంటల సమయం



జయభేరి, తిరువనంతపురం, డిసెంబర్ 13

శబరిమలలో యాత్రికుల రద్దీతో అయ్యప్ప స్వామి దర్శనానికి సుమారు 20 గంటలకు పైగా సమయం పడుతోంది. దీంతో అయ్యప్ప భక్తులలో ఆందోళన మొదలైంది..గడిచిన ఐదు రోజులుగా భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగింది. రద్దీని అంచనా వేయడంలో, ఏర్పాట్ల విషయంలోనూ తప్పుగా నిర్వహించడంపై ప్రతిపక్షాలు కేరళ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నాయి. తాజాగా తిరువనంతపురంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. శబరిమలలో సరైన సౌకర్యాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయిందని ఆరోపిస్తూ బీజేపీ మిగతా 2 లో

## 18న హైదరాబాద్కు రానున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 13

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి తగిన రీతిలో ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లపై సీఎస్ వివిధ శాఖల అధికారులతో బుధవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. శీతాకాల విడిది లో భాగంగా రాష్ట్రపతి ఈ నెల 18న హైదరాబాద్కు రానున్నారు. ఐదు రోజుల విడిది అనంతరం ఆమె ఈ నెల 23న తిరుగు ప్రయాణమవుతారు. ఈ సందర్భంగా తగిన భద్రత, ట్రాఫిక్, బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖకు సీఎస్ శాంతి కుమారి సూచించారు. ఆరోగ్య, రోడ్లు భవనాలు, మున్సిపల్, విద్యుత్, సంబంధిత శాఖలు కూడా బ్లూ బుక్ ప్రకారం పూల్ప్రూఫ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. డీజీపీ రవి గుప్తా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మ, జీఏడీ కార్యదర్శి శేషాద్రి, వైద్యఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, సీనియర్ పోలీసు అధికారులు, ఇతర శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఎంపీ సీఎంగా మోహన్ యాదవ్ ప్రమాణ స్వీకారం



జయభేరి, భోపాల్, డిసెంబర్ 13

మధ్యప్రదేశ్లో సర్కారు కొలువుతీరింది. ముఖ్యమంత్రిగా మోహన్ యాదవ్ప్రమాణస్వీకారం చేశారు. భోపాల్లోని లాల్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన ఈ కార్యక్రమంలో మధ్యప్రదేశ్ గవర్నర్ మంగుబాయి పటేల్... మోహన్ యాదవ్ చేత ప్రమాణం చేయించారు. ఉపముఖ్యమంత్రులుగా రాజేంద్ర శుక్లా, జగదీశ్ దేవ్రా ప్రమాణస్వీకారం చేశారు. ఈ ప్రమాణస్వీకార వేడుకకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేంద్ర హోం మంత్రి మిగతా 2 లో

ప్రభాత జయభేరి
jayabheridaily.com

▶▶ మొదటిపేజీ తరువాయి

## శబరిమలై దర్శనానికి 20 గంటల సమయం

ఆందోళనకు దిగింది. రోజుకు శబరిమలకు లక్ష మంది భక్తులు చేరుకుంటుండటం. సరైన సౌకర్యాలు కల్పించడం లేదని బీజేపీ ఆరోపిస్తుంది. కిలోమీటర్ల వాహనాలు నిలిచిపోయాయి. బీజేపీ శ్రేణులపై వాటర్ క్యానన్లతో అడ్డుకుంటున్నారు. స్వామి వారి దర్శనం కోసం వచ్చిన కొందరు భక్తులు అయ్యప్పను దర్శించుకోకుండానే వెనుదిరుగుతున్నారు. రద్దీకి తగిన ఏర్పాట్లు చేయలేదని బీజేపీ చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతకు దారి తీసింది. దీంతో పోలీసులకు, బీజేపీ శ్రేణులకు మధ్య వాగ్వాదం జరగగా బీజేపీ నేతలను అడ్డుకునేందుకు పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. కాగా.. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ప్రభుత్వం తోసిపుచ్చింది. ఆలయంలో రద్దీని నియంత్రించడానికి అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటున్నారని దేవదాయ శాఖ మంత్రి కె.రాధాకృష్ణన్ తెలిపారు. నిర్దేశిత ప్రవేశ మార్గాలు కాకుండా వివిధ ప్రాంతాల గుండా భక్తులు కొండపైకి ఎక్కుతున్నారు. యాత్రికులను వెంబడించి పట్టుకోలేమనీ, కానీ ఇప్పుడు పరిస్థితులు అదుపులోకి వచ్చాయన్నారు. ఈ అంశాన్ని రాజకీయం చేయవద్దనీ, పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకురావడానికి సహకరించాలని ప్రభుత్వం ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేసింది. కొట్టాయం - శబరిమల సన్నాహాలకు డబ్బు అడ్డంకి కాదని, యాత్రకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి పినరయి విజయన్ పేర్కొన్నారు. అలాగే శబరిమల అభివృద్ధికి 220 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని తెలిపారు. రోజుకు 1.20 లక్షల మంది భక్తులు దర్శించుకుంటున్నారని ముఖ్యమంత్రి తెలిపారటు. ఏపీ, తెలంగాణ, తమిళనాడు నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తున్న దృష్ట్యా.. దర్శన సమయాన్ని మరో గంట పెంచాలని అధికారులు నిర్ణయించారు.

## ఎంపీ సీఎంగా మోహన్ యాదవ్ ప్రమాణ స్వీకారం

అమిత్ షా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ, విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, పార్టీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి, యోగి ఆదిత్య నాథ్, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి, మహారాష్ట్ర సీఎం ఏక్నాథ్ శిండే, మధ్యప్రదేశ్ మాజీ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్, పలువురు బీజేపీ నేతలు హాజరయ్యారు.

### తండ్రి పూనమ్చంద్ చాయ్ వాలా

మోహన్ యాదవ్ తండ్రి పూనమ్చంద్ యాదవ్ కు ఐదుగురు సంతానం. వ్యవసాయ కుటుంబానికి చెందిన మోహన్ యాదవ్ అందరికి కంటే చిన్నవాడు. పూనమ్చంద్ మాలిపురలో చాయ్ దుకాణం నిర్వహించేవారు. ఆర్థిక పరిస్థితి అంతంతే ఉన్నప్పటికీ అందర్నీ ఉన్నత చదువులు చదివించినట్లు మోహన్ యాదవ్ కుమార్తె డా.ఆకాంక్ష తెలిపారు. సామాన్య కుటుంబ నేపథ్యమున్న తమ తండ్రిని పార్టీ అధిష్ఠానం ముఖ్యమంత్రిగా ప్రకటించడం ఎంతో ఆశ్చర్యాన్ని కలిగించిందన్నారు. విద్యార్థి నేతగా రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టిన మోహన్ యాదవ్.. రాష్ట్ర పాలనా పగ్గాలు చేపట్టారు. 230 స్థానాలున్న మధ్యప్రదేశ్లో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కమలం పార్టీ అఖండ విజయం సాధించింది. కాషాయ పార్టీ 163 స్థానాలు దక్కించుకోగా.. కాంగ్రెస్ 66 స్థానాలకు పరిమితమైంది. సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన మోహన్ యాదవ్, మార్చి 25, 1965న ఉజ్జయినిలో జన్మించారు. స్థానిక మాధవ్ సైన్స్ కాలేజీలో విద్యార్థి సంఘ కార్యదర్శిగా 1982లో ఎన్నికయ్యారు. 1984లో అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ తో సత్సంబంధాలున్నాయి. పక్కా హిందుత్వ వాది. కర్రసాము, కత్తి విన్యాసాల్లోనూ సిద్ధహస్తుడు. 1991లో ఏబీవీపీ జాతీయ కార్యదర్శిగా ఎంపికయ్యారు. పార్టీలో యువమోర్చాతోపాటు పలు కీలక విభాగాల్లో బాధ్యతలు నిర్వర్తించారు. బీఎస్సీ, ఎల్ఎల్బీ, ఎంబీఏతోపాటు పీహెచ్డీ చేశారు. మధ్యప్రదేశ్లో బీజేపీ ప్రభుత్వంపై మీడియా ఆలోచనాధోరణి అనే థీసిస్ను ఎంచుకున్న ఆయన, 2008లో దాన్ని పూర్తిచేశారు.

### మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపు

2004 నుంచి 2010 వరకు ఉజ్జయిని డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్గా పని చేశారు. 2011 నుంచి 13 వరకు రాష్ట్ర పర్యాటకాభివృద్ధి ఛైర్మన్గా బాధ్యతలు నిర్వర్తించారు. రాష్ట్ర రెజ్లింగ్, ఒలింపిక్ అసోసియేషన్లలోనూ మోహన్ యాదవ్ చురుకుగా వ్యవహరించారు. 2013లో తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు. 2018 ఎన్నికల్లో నెగ్గి, మరోసారి అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2020లో శివరాజ్ సింగ్ చౌహాన్ మంత్రివర్గంలో ఉన్నత విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. తాజా ఎన్నికల్లో దక్షిణ ఉజ్జయిని నుంచి పోటీ చేసి...మూడోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. హ్యాట్రిక్ విజయంతో ప్రత్యేక గుర్తింపు సాధించారు.

## డ్రగ్స్ ముఠాలకు శ్రీనివాసరెడ్డి వార్నింగ్

జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 13

డ్రగ్స్ ముఠాలకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్రంలో డ్రగ్స్ సరఫరాముఠాల కార్యకలాపాలను సహించేది లేదన్నారు. హైదరాబాద్ నూతన సీపీగా శ్రీనివాస్రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. పబ్స్, రెస్టారెంట్లు, ఫామ్హౌస్ యజమానులు...డ్రగ్స్ వ్యవహారంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. డ్రగ్స్ ముఠాలు సరఫరాను బంద్ చేయాలని, డ్రగ్స్ ను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. సినీ పరిశ్రమలోని వారు కూడా డ్రగ్స్ వాడుతున్నట్టు తెలిసిందని వారు మారాలని సీపీ సూచించారు. లేకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. డ్రగ్స్ మూలాలుంటే సహించేది లేదని, దీనిపై సినీ రంగానికి చెందిన పెద్దలతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. హైదరాబాద్ కమిషనరేట్లో విధులు నిర్వహించడం సవాళ్లతో కూడుకున్నదన్నారు శ్రీనివాస్ రెడ్డి. డ్రగ్స్ మహమ్మారిని కూకటివేళ్లతో పెకిలించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని అన్నారు. చట్టాన్ని గౌరవించే వారితో ఫ్రెండ్లీ పోలీసింగ్.. ఉల్లంఘించే వారితో కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. అధికారులు, సిబ్బంది సహకారంతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తానన్నారు శ్రీనివాస్ రెడ్డి. ప్రజలకు వేగంగా సేవలు అందించేందుకు కృషి చేస్తామని, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అనేక సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. తన మార్క్ పాలన చూపించే ప్రయత్నం చేస్తున్నారు. పనిలో పనిగా డ్రగ్స్ వ్యవహారం పైన రేవంత్ ఫోకస్ చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రగ్స్ దందా తెలంగాణలో జరగడానికి వీల్లేదని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అధికారులకు ఏం అవసరమో అది ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ మేరకు నార్కోటిక్ బ్యూరోకు సందీప్ శాండిల్యను డైరెక్టర్ గా నియమించారు. 2017లో టాలీవుడ్లో డ్రగ్స్ కేసు భారీగా ప్రకంపనలు రేపింది. గతంలో టాలీవుడ్ను డ్రగ్స్తో షేక్ చేసిన కెల్విన్ ను పోలీసులు పట్టుకోవడంతో సినీ తారల పేర్లు ఒక్కొక్కటిగా బయటకొచ్చాయి. ఈ కేసుపై ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో సిట్ నియమించి విచారణ చేపట్టారు. రవితేజ, ఛార్మీ, రకుల్ ప్రీత్ సింగ్, రానా, పూరి జగన్నాథ్, నవదీప్, తరుణ్, తనీష్, సుబ్బరాజు, ముమైత్ ఖాన్ సహా పలువురు సెలబ్రిటీలను విచారించి.. వారి నుంచి గోళ్లు, వెంట్రుకల నమూనాలను సేకరించారు. మొత్తం 12 కేసులు నమోదుచేసిన పోలీసులు 7 చార్జిషీట్లు వారిపై అప్పట్లో దాఖలు చేశారు. దర్యాప్తులో భాగంగా అప్పటి ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో టాలీవుడ్కు చెందిన అనేక మందిని విచారించి.. వారి వాంగ్మూలం నమోదు చేశారు. డ్రగ్స్ వాడుతున్నదీ, లేనిదీ శాస్త్రీయంగా నిర్ధారించేందుకు వీరందరి గోళ్లు, వెంట్రుకలు సేకరించి ఫోరెన్సిక్ విశ్లేషణకు పంపారు. అన్ని కోణాల్లో దర్యాప్తుతో పాటు సాక్షులనూ విచారించారు. దాదాపు మూడేళ్లపాటు దర్యాప్తు చేసినా మత్తుమందుల వాడకంపై ప్రాథమిక ఆధారాలూ లభించలేదు. ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ దర్యాప్తు ముగిసిన తరుణంలో అకస్మాత్తుగా ఈడీ అధికారులు ఎంట్రీ ఇచ్చారు. దీంతో ఈ వ్యవహారంపై మళ్లీ కొత్తగా సినీ ప్రముఖులపై కేసు నమోదు చేశారు. డ్రగ్స్ దిగుమతితో పాటు విదేశాలకు నిధుల మళ్లింపు కోణంలో ఈడీ దర్యాప్తు చేపట్టింది. దీనిలో భాగంగా తెలుగు సినీ పరిశ్రమకు చెందిన హీరో రవితేజ, ఛార్మీ, రకుల్ ప్రీత్ సింగ్, రానా, పూరి జగన్నాథ్, నవదీప్, తరుణ్, తనీష్, సుబ్బరాజు, ముమైత్ ఖాన్ వంటి వారిలో 12మందిని విచారించారు.

# లోకసభలో భద్రతా వైఫల్యం

జయభేరి, న్యూఢిల్లీ, డిసెంబర్ 13,



పార్లమెంట్లో భద్రతా వైఫల్యం బయట పడింది. గుర్తు తెలియిన వ్యక్తి గ్యాలరీలో నుంచి సభలోకి దూసుకొచ్చాడు. టియర్ గ్యాస్ వదిలాడు. ఈ ఘటన అలజడి సృష్టించింది. భయంతో ఎంపీలు పరుగులు పెట్టారు. స్పీకర్ వెంటనే సభను వాయిదా వేశారు. జీరో అవర్లో ఈ ఘటన జరిగింది. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆ ఇద్దరి ఆగంతుకులను పట్టున్నారు. 2001లో పార్లమెంట్పై దాడి జరిగింది. ఈ ఘటనకు ఇవాళ్టికి 22 ఏళ్లు. సరిగ్గా ఇదే రోజు మరోసారి లోక్సభలోకి ఇలా ఆగంతకులు దూసుకురావడం కలకలం రేపింది. లోక్సభలో ఇద్దరు ఆగంతకులు దూసుకురావడం అలజడి సృష్టించింది. ఇప్పటికే ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ భద్రతా వైఫల్యంపై పూర్తి స్థాయి విచారణకు ఆదేశించామని స్పీకర్ ఓం బిర్లా వెల్లడించారు. కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఢిల్లీ పోలీసులకు సూచించినట్టు తెలిపారు. ఈ ఘటన తరవాత సభ తిరిగి ప్రారంభమైంది. ఆ సమయంలోనే స్పీకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. "జీరో అవర్లో జరిగిన ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని ఆదేశించాం. ప్రస్తుతం ఆ విచారణ కొనసాగుతోంది. తగిన చర్యలు తీసుకోవాలని ఢిల్లీ పోలీసులకు సూచించాం. ఆ ఆగంతకులు సభలో వదిలిన గ్యాస్ ప్రమాదకరమైంది కాదని ప్రాథమిక విచారణలో తేలింది. దీని గురించి భయపడాల్సిన పని లేదు" ఓ నిందితుడి పేరు సాగర్గా గుర్తించింది భద్రతా సిబ్బంది. దీనిపై పలువురు ఎంపీలు స్పందించారు. "పబ్లిక్ గ్యాలరీ నుంచి ఓ వ్యక్తి లోక్సభ ఛాంబర్లోకి దూసుకొచ్చాడు. మరో వ్యక్తి లోక్సభలోని పబ్లిక్ గ్యాలరీ నుంచి టియర్ గ్యాస్ ప్రయోగించాడు. ఈ గ్యాస్ కారణంగా మాకు కళ్ల మంటలొచ్చాయయని అధిర్ రంజన్ చౌదరి, కాంగ్రెస్ ఎంపీ అన్నారు. మరో కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం కూడా ఈ ఘటనపై స్పందించారు. ఇద్దరు గుర్తుతెలియని యువకులు ఉన్నట్టుండి సభలోకి దూసుకొచ్చారని చెప్పారు. "20 ఏళ్ల వయసున్న ఇద్దరు వ్యక్తులు ఉన్నట్టుండి సభలోకి దూసుకొచ్చారు. విజిటర్స్ గ్యాలరీలో నుంచి వచ్చారు. వాళ్ల చేతుల్లో ఏవో ఉన్నాయి. వాటి నుంచి పసుపు రంగు పొగ వచ్చింది. ఆ ఇద్దరిలో ఒకరు స్పీకర్ కుర్చీ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించాడు. ఏదో నినాదాలు చేశాడు. బహుశా ఆ పొగ విషపూరితం కావచ్చు. ఈ భద్రతా వైఫల్యాన్ని చాలా తీవ్రంగా పరిగణించాలి".

- కార్తీ చిదంబరం, కాంగ్రెస్ ఎంపీ

### ఇలా జరిగింది..

ఈ ఘటన జరిగినప్పుడు బీజేపీ ఎంపీ ఖగ్గేన్ ముర్ము మాట్లాడుతున్నారు. లోక్సభలో జీరో అవర్ జరుగుతున్న సమయంలో హఠాత్తుగా ఇద్దరు ఆగంతకులు సందర్శకులు కూర్చొనే గ్యాలరీ నుంచి దూకి సభలోకి ప్రవేశించారు. గ్యాలరీ నుండి క్రిందికి దూకి గ్యాస్ క్యానిస్టర్లను విసిరారు. సభ్యులు కూర్చునే టేబుళ్లపై నుంచి దూకుతూ సభాపతి స్థానం వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఖంగు తిన్న ఎంపీలు వారిని పట్టుకునేందుకు ప్రయత్నించారు. నాలుగు వైపుల నుంచి వారిని చుట్టుముట్టి బంధించారు. ఈ క్రమంలో ఆ ఆగంతకులు తమ షూస్ బయటకు తీశారని, దాన్నుంచి ఒక్కసారిగా పసుపు రంగు పొగ వచ్చిందని ఎంపీలు తెలిపారు. ఆ పొగ సభంతా నిండిపోయిందని సభ్యులు తెలిపారు. ఈ కలకలం మధ్య సభను సభాపతి వాయిదా వేశారు. లోక్సభలోకి వచ్చిన ఆగంతకులను భద్రతా సిబ్బంది బంధించారు. ఇద్దరి వయస్సు 35 సంవత్సరాల లోపు ఉంటుందని ఎంపీలు తెలిపారు. ఆ ఇద్దరు అర్థం కానీ రీతిలో నినాదాలు చేశారని, గందరగోళం మధ్య అవి వినిపించలేదని వెల్లడించారు. వారిలో ఒకరి పేరు సాగర్ అని కొంత మంది ఎంపీలు తెలిపారు. అతను మైసూరు ఎంపీ ప్రతాప్ సింహా గెస్ట్ పాస్ తీసుకున్నారని అన్నారు. 2001 పార్లమెంటు దాడి వార్షికోత్సవం సందర్భంగా బుధవారం లోక్సభ లోపల ఒక పెద్ద భద్రతా ఉల్లంఘనలో, ఇద్దరు వ్యక్తులు ప్రేక్షకుల గ్యాలరీ నుండి క్రిందికి దూకి గ్యాస్ క్యానిస్టర్లను విసిరారు. ఇద్దరు వ్యక్తులు పబ్లిక్ గ్యాలరీ నుండి లోక్సభ ఛాంబర్లోకి దూకారని ఎంపీలు తెలిపారు. మొదట ఓ వ్యక్తి బ్యారియర్పై నుంచి దూకాడు. ఆ తరవాత సభలోకి దూసుకొచ్చాడు. ఆ వ్యక్తి వెనకాలే మరో వ్యక్తి దూసుకొచ్చాడు. వెంటనే ఇద్దరూ తమ షూలో నుంచి ఏదో బయటకు తీశారు. టియర్ గ్యాస్ ప్రయోగించారు. అప్రమత్తమైన ఎంపీలు పరుగులు పెట్టారు. పార్లమెంట్ భద్రతా సిబ్బంది ఇద్దరిని అదుపులోకి తీసుకుంది. పార్లమెంట్ ఆవరణలో ఇద్దరూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఓ ఎంపీ కార్యాలయం నుంచి ఇష్యూ అయిన విజిటర్ పాస్లతో ఇద్దరూ విజిటింగ్ గ్యాలరీకి వచ్చినట్టు ప్రాథమికంగా తెలుస్తోంది. దీనిపై విచారణ కొనసాగుతోంది.

### ప్రమాదకరమైన దేమి కాదు స్పీకర్

లోక్సభలో ఇద్దరు ఆగంతకులు దూసుకురావడం అలజడి సృష్టించింది. ఇప్పటికే ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ భద్రతా వైఫల్యంపై పూర్తి స్థాయి విచారణకు ఆదేశించామని స్పీకర్ ఓం బిర్లా వెల్లడించారు. కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఢిల్లీ పోలీసులకు సూచించినట్టు తెలిపారు. ఈ ఘటన తరవాత సభ తిరిగి ప్రారంభమైంది. ఆ సమయంలోనే స్పీకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. "జీరో అవర్లో జరిగిన ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని ఆదేశించాం. ప్రస్తుతం ఆ విచారణ కొనసాగుతోంది. తగిన చర్యలు తీసుకోవాలని ఢిల్లీ పోలీసులకు సూచించాం. ఆ ఆగంతకులు సభలో వదిలిన గ్యాస్ ప్రమాదకరమైంది కాదని ప్రాథమిక విచారణలో తేలింది. దీని గురించి భయపడాల్సిన పని లేదు".

### సరిగ్గా 22 ఏళ్ల క్రితం

అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ పార్లమెంట్ పై మరో మారు దాడి జరిగింది. అయితే 2001లో జరిగిన దాడి అనూహ్యంగా జరిగితే, ఈ సారి మాత్రం చెప్పి మరీ చేశారా అన్న అనుమానాలు వస్తున్నాయి. 2001 డిసెంబర్ 13వ తేదీన లష్కరే తొయిబాకు, జెయిష్ ఏ మొహమ్మద్ కు చెందిన ఉగ్రవాదులు దాడికి దిగారు. ఆ దాడిలో 5 గురు ఢిల్లీ పోలీసులు, ఇద్దరు పార్లమెంట్ భద్రతా సిబ్బంది, ఒక సీఆర్పీఎఫ్ కు చెందిన మహిళా ఉద్యోగి, ఒక తోటమాలి ఇలా 9 మంది చనిపోయారు. ఈ దాడిలో పాల్గొన్న ఐదుగురు ఉగ్రవాదులను భద్రతా దళాలు కాల్చి చంపాయి. అయితే ఇది అనూహ్యంగా జరిగిన దాడి. అయితే ఇవాళ్టి దాడిని నిషేధిత సిక్ ఫర్ జస్టిస్ అనే సంస్థ చేసిందా అనే అనుమానాలు వస్తున్నాయి. గత కొద్ది రోజుల క్రితమే సిక్ ఫర్ జస్టిస్ నేత, ఖలిస్తాన్ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూ ఓ వీడియో విడుదల చేశారు. 2001 డిసెంబర్ 13వ తేదీన పార్లమెంట్ పై దాడి జరిగింది. ఇప్పుడు కూడా అదే రోజు లేదా అంతకు ముందే మేం దాడి చేస్తామన్నది ఆ వీడియో సారాంశం. తనను హత్య చేయడానికి భారతదేశ భద్రతా సంస్థలు కుట్ర పన్నాయని దానికి నిరసనగా పార్లమెంట్ పై దాడి చేస్తామని చెప్పారు. గురుపత్వంత్ సింగ్ పన్నూ హత్యకు కుట్ర జరిగిందని దాన్ని అడ్డుకున్నట్లు అమెరికా నిఘా సంస్థలు చెప్పినట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఇవాళ్టి దాడి ఖలిస్తాన్ ఉగ్రవాదుల పనేనా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సరిగ్గా పార్లమెంట్ పై 22 ఏళ్ల క్రితం జరిగిన దాడి రోజే దాడి జరగడం, ఇలా దాడి చేస్తామని గురుపత్వంత్ సింగ్ పన్నూ బెదిరింపు వీడియోను విడుదల చేయడం అన్నట్లుగానే పార్లమెంట్ లో ఇద్దరు అగంతకులు ప్రవేశించి ప్రేక్షకుల గ్యాలరీ నుండి పార్లమెంట్ లో దూకడం వంటి సంఘటనలు అందరినీ విస్మయపరుస్తున్నాయి. ఎల్లో కలర్ గ్యాస్ ను పార్లమెంట్ లో స్ప్రే చేస్తూ, నినాదాలు చేయడం భద్రతా సంస్థల నిఘా వైఫల్యాన్ని చాటి చెబుతున్నాయి. ఖలిస్తాన్ ఉగ్రవాది హెచ్చరికల నేపథ్యంలో ఈ ఇద్దరు అగంతకులు పార్లమెంట్ లో ప్రవేశించడం, వారితో పాటు మరో ఇద్దరిని భద్రతా సంస్థలు పార్లమెంట్ వెలుపల అదుపులోకి తీసుకున్నాయి. ఆ ఇద్దరి పాత్ర ఏంటి. ఆ అగంతకులు ఖలిస్తాన్ ఉగ్రవాదులా, లేకా పాక్ ప్రేరిత ఉగ్రవాదులా అన్న చర్చ సాగుతోంది. ఎవరి సాయంతో పార్లమెంట్ లోకి ప్రవేశించారన్న అంశంపై కేంద్ర నిఘా సంస్థలు, దర్యాప్తు సంస్థలు దృష్టిసారించాయి. ఏది ఏమైనా 2001 పార్లమెంట్ దాడి తర్వాత మళ్లీ 22 ఏళ్లకు అదే రోజు ఈ దాడి జరగడం మన భద్రతా సంస్థల వైఫల్యంగానే చెప్పాలి.

### ఆగంతుకడ్ని పట్టుకున్న గోరంట్ల

సాగర్ శర్మ అనే ఆ యువకుడు విజిటర్స్ గ్యాలరీ నుంచి దూకిన తర్వాత ఎంపీల సీట్ల ముందుగా జంప్ చేస్తూ.. హంగామా చేశాడు. ఈ క్రమంలోనే తన దగ్గర ఉన్న కలర్ స్మోక్ తీసి బయటకు విసిరేశాడు. షాక్కు గురైన ఎంపీలు కొంత మంది వెంటనే బయటకు వెళ్లేందుకు పరుగులు పెట్టారు. కానీ సభలోనే ఉన్న గోరంట్ల మాధవ్ వెంటే ఆ దుండగుడ్ని పట్టుకునేందుకు ప్రయత్నించారు. కొద్ది సేపు ప్రయత్నించిన తర్వాత ఆ నిందితుడ్ని పట్టుకున్నాడు. చేతులు వెనక్కు విరిచి పట్టుకుని భద్రతా సిబ్బందికి అప్పగించారు. మాధవ్ ను సహచర ఎంపీలు అభినందించారు. మాధవ్ మాజీ పోలీసు అధికారి. సీఐగా సర్వీసులో ఉండాగనే వైసీపీ అధినేత జగన్ పిలుపు మేరకు ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి రాజకీయాల్లోకి వచ్చారు. పోటీ చేసిన మొదటి సారే ఎంపీగా ఎన్నికయ్యారు. వివాదాస్పద ప్రవర్తనకు కేరాఫ్ అడ్రస్ గా ఉండే ఆయన ఈ సారి పార్లమెంట్ లో ధైర్య సాహసాలు చూపి అందర్నీ ఆకట్టుకున్నారు.

---

కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్

# ఆడవాళ్లతోనే బస్సులు ఫుల్

## మగవాళ్ళ పరిస్థితి దయనీయం

**రాష్ట్ర ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించిన ఆరు గ్యారెంటీ పథకాల్లో మహిళలకు ఆర్టీసీ బస్సు ఫ్రీ అనే పథకం ఇప్పుడు సర్వత్ర విమర్శనాలకు దారితీస్తుంది... దీనిపై జయభేరి కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ సమగ్ర విశ్లేషణ...**

జయభేరి, హైదరాబాద్ :

సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ఆరు గ్యారెంటీ పథకాల్లోని ఆర్టీసీ బస్సులు మహిళలకు ఫ్రీ మహాలక్ష్మి పథకం కింద ఈ స్కీం తీసుకువచ్చింది మనందరికీ తెలిసిందే... మొదట్లో ఇది బాగానే ఉన్నా రాను రాను వారం రోజులు గడవక మునుపే దీనిపై అనేక విమర్శనాలు ఎత్తిపొడుపులు సూటిపోటి మాటలు ఎదురవుతున్నాయి... ఇంకవైపు ఆటో యూనియన్ సంఘాలు ధర్నాలకు సమాయత్తమవుతున్నాయి... ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఫ్రీ బాగానే ఉంది కానీ అది ఒక అర్హతను పట్టి లేదు అని కొంతమంది అంటే మరి కొంతమంది విద్యార్థులకు ఇస్తే బాగుంటుంది అని, మరి కొంతమంది వయస్సు అర్హతలు బట్టి ఫ్రీ ఇస్తే బాగుంటుంది అని భిన్నభిప్రాయ బేధాలు వ్యక్తమవుతున్నాయి.. ఏది ఏమైనా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఫ్రీ ఇవ్వడం ద్వారా ప్రతి బస్సులో మహిళల సీట్లు ఫుల్ అయిపోయిన తర్వాత మగవారి సీటును కూడా ఆక్రమిస్తూ మగవారికి చాలా ఇబ్బంది కలిగించే విధంగా రోజురోజుకు ఉచిత బస్సు ప్రయాణం మహిళల వల్ల ఎన్నో అనర్థాలు కలిగే అవకాశం కనిపిస్తోంది...

నిజానికి ఈ స్కీం మంచి ఉద్దేశంతోనే అయినా ఇప్పుడు తెలంగాణ ప్రజల్లో ఎట్లాగు బస్సు ఫ్రీ కదా అందుకని తీర్థయాత్రలకు వెళ్ళొద్దామని వయసు మళ్ళిన వాళ్ళు వయసులో ఉన్నవాళ్లు యువతు లు ఎంచక్కా ఆర్టీసీ బస్సులు ప్రయాణిస్తూ మగవారిని సీటు కూడా కాజేస్తున్నారు.. చేసేదేం లేక మగవారు నిలబడుతూ ప్రయాణించాల్సిన పరిస్థితి. అసలే ఇంట్లో ఆడవాళ్ళ పోరు తట్టుకోలేక బయటకు వచ్చిన మగవాళ్లకు కనీసం ఆర్టిసి బస్సులు కూడా తమకు కేటాయించిన సీట్లలో తమను కూర్చుని ఇవ్వట్లేదని ఆవేదనలు మగవారికి వస్తున్నాయి... ఒకప్పుడు ఆడవారి సీట్లలో ఆడవారిని కూర్చోనిద్దాం అనే కొటేషన్ ని మనం చదివి ఉన్నాం... కానీ ఇప్పుడు అది ఉల్టా ఫల్టా గా మారిపోతుంది... మరొక విషయం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఫ్రీ కావడం ద్వారా ఆర్టీసీకి రోజుకు కొన్ని లక్షల కోట్ల రూపాయల భారం పడుతుండడంతో ఈ నష్టాన్ని పూడ్చివేసేందుకు రానున్న రోజుల్లో ప్రభుత్వం రోడ్డు ట్యాక్సీలను పెంచడం పెట్రోలు డీసులు చమురు ధరలు అమాంతంగా పెరిగిపోవడం దీని ద్వారా రవాణా కాస్లీగా మారిపోవడం దీని ఫలితంగా నిత్యావసరాల వస్తువుల ధరలకు రెక్కలు వచ్చే అవకాశం ఉంది... ఉల్లిగడ్డ కొనుక్కోవాలన్న టమాట కొనుక్కోవాలన్న గ్రామీణ మధ్యతరగతి ప్రజలకు భారంగా మారిపోయే అవకాశం తప్పక ఏర్పడుతోంది... ఇదిలాగే కొనసాగితే బస్సుల్లో ఇక మగవారు ప్రయాణించరు పూర్తిగా ఆడవాళ్లే ఆక్రమించేంతగా మహిళల ఉచిత బస్సు ప్రయాణం భారీ నష్టాన్ని చేకూర్చే అవకాశాలు కనిపిస్తున్నాయి... కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అక్కడ జనాభాను బట్టి అక్కడి ఆర్థిక వనరులను బట్టి ప్రభుత్వం ఆ పథకాన్ని అక్కడ ప్రవేశపెట్టింది బాగానే ఉన్నా ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఫ్రీ అనే పదం పూర్తిగా ఆర్థిక మూలాలను దెబ్బతీసే విధంగా ఉండబోతుంది.. ముఖ్యంగా ఏ బస్టాండ్లో చూసినా ఏ బస్సుల్లో చూసినా ఆడవాళ్ళతోనే బస్సు కిక్కిరిసిపోతుంది అంటే అతిశయోక్తి కాదు. ఇక మగవాళ్ళ పరిస్థితి తలుచుకుంటేనే దయనీయంగా మారుతుంది అటు ట్రాఫిక్ లో బైక్ పై ఇటు ఇంట్లో ఇల్లాలితో, ఆఫీసుల లో లేడీ బాస్ లతో సతమతమవుతున్న సదరు మగజాతి పూర్తిగా కుదేలవ్వక తప్పదు... మహాలక్ష్మి లు అని సంబోధించుకునే మహిళా శిరోమణులు ప్రభుత్వం ఇచ్చిన స్కీంని ఎడపడేవాడేస్తున్నారు. ఎప్పుడు బస్సులో ప్రయాణించని వారు కూడా ఏకంగా యాదగిరిగుట్టకు భద్రాచలం ఇలా తెలంగాణలో ఉన్న పుణ్యక్షేత్రాలను దర్శిస్తానికి కుప్పలు తిప్పలుగా మహిళలు బస్సులకు ఎగబడుతున్నారు... ఇదిలాగే కొనసాగితే మానవ జీవన విధానం మీద నిత్యవసరాల వస్తువుల మీద రవాణా సౌకర్యం పై అధిక భారం పడనుంది... ప్రభుత్వాలు ఎన్నికల్లో గెలవడానికి ఎడాపెడా సంక్షేమ పథకాలు తమ మేనిఫెస్టోలో చేర్చిన అవి ఎలా సాధ్యమవుతాయి అనే ఆలోచన పూర్తిగా మరిచిపోయి అవసరం లేని పథకాలను ప్రజలకు అంటగడుతూ ప్రజలని సోమరిపోతులుగా చేస్తుంది అంటూ రాజకీయ విమర్శలు అప్పుడే మొదలయ్యాయి... ఏం చేస్తాం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి 6 గ్యారంటీ పథకాల్లో ఇది ఒక పథకం గా ప్రవేశపెట్టింది దీనిని వెనక్కి తీసుకోలేరు. అందుకనే మగజాతి పూర్తిగా భారమైన బతుకుతోనే బతకాల్సిందేనా అంటూ మగవారి సీట్లను సైతం కాజేసిన ఆడవాళ్లను చూస్తూ నిలబడి మనసులో గునుక్కుంటున్నారు...



ఏదేమైనా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని మరొక్కసారి ఆలోచించి ప్రభుత్వం పునరాలోచించుకోవాలని ఉన్నత చదువులు చదువుకున్న మహిళ శిరోమణులు అభిప్రాయపడుతున్నారు... అసలే తెలంగాణ రాష్ట్రం ధనిక రాష్ట్రంగా ఉన్న రాష్ట్రాన్ని 10 ఏళ్లలో అప్పుల రాష్ట్రంగా మార్చిన గత ప్రభుత్వాన్ని పరిపాలన ఒకవైపు ఇంకోవైపు ఉచిత పథకాలతో ఆర్థిక భారాన్ని మూటగట్టుకుంటున్న ప్రభుత్వం ఇలా రెండు తాజా మాజీ ప్రభుత్వాల పనితీరు సరిగ్గా లేకపోతే తెలంగాణ రాష్ట్రంలో పుట్టినందుకు ప్రతి ఒక్క పౌరుడు కడుపులో ఉన్న బిడ్డ కూడా పన్ను కట్టాల్సి వస్తుంది. రాబోయే రోజుల్లో ఇది ఇలాగే కొనసాగితే ఎన్నో సమస్యలు లేవనెత్తే అవకాశాలు లేకపోలేదు...

తెలంగాణ ఆర్టీసీ పురోగమించడానికి ఒక్కో అడుగు ముందుకు వేయాలి.... రాబోయే రోజుల్లో మౌలిక వసతుల కల్పన నిత్యావసరాల ధరలకు రెక్కలు వచ్చే అవకాశం పెను ప్రమాదం మన దరిదాపునే ఉంది...



...కడారి శ్రీనివాస్
సీనియర్ రాజకీయ విశ్లేషకులు
9848 962 799

# కాప్రా లో వేగంగా మారుతున్న రాజకీయ పరిణామాలు

## కాప్రా డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష రేసులో పలువురు నాయకులు ముందంజలో బైరి నవీన్ గౌడ్

**జయభేరి, కాప్రా :**

కాప్రా డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సుడుగు మహేందర్ రెడ్డి పదవీ కాలం ఏప్రియల్ లో ముగిస్తున్న తరుణంలో డివిజన్ లో అప్పుడే రాజకీయ అడవుడి మొదలైంది రోజు ఏదో ఒక కారణంతో ఎమ్మెల్యే చుట్టూ తిరుగుతూ అధ్యక్షుడుగా తమకు అవకాశం కల్పించాలని వారి వారి శైలిలో పైరవీలు చేసుకుంటున్నారు. అధ్యక్ష రేసులో గూడ ఇంద్రయ్య, వంశీరాజు మల్లేష్, బంక వెంకటేష్, గిల్బర్ట్, బైరి నవీన్ గౌడ్ ఇంకా పలువురు నాయకులు. ఎమ్మెల్యే అండదండలతో అధ్యక్ష రేసులో యువ నాయకుడు బైరి నవీన్ గౌడ్ ముందు వరుసలో ఉన్నాడు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రధాన అనుచరుడు ఐనా బైరి నవీన్ గౌడ్ బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్టు ద్వారా బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు కాప్రా డివిజన్లో అనేక సేవా, సామాజిక కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మధ్యన ఉంటూ యువ నాయకుడిగా అనునిత్యం ప్రజా సమస్యల ధ్యేయంగా పనిచేస్తూ వాటి పరిష్కారం దిశగా అడుగులు వేస్తూ బండారి లక్ష్మారెడ్డి తోనే తన రాజకీయ ప్రయాణాన్ని సాగిస్తూ అందరినీ సమన్వయం చేస్తూ మొన్న జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో మొట్ట మొదటి సారిగా అత్యధిక మెజారిటీ సాధించి బీఎల్ఆర్ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన నవీన్ గౌడ్ వైపే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం.







రాచకొండ పోలీస్ కమిషనర్ గా నియమితులైన సుధీర్ బాబుని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.

**జయభేరి, ఉప్పల్**



## చర్చి కాలనీలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం

**జయభేరి, ఉప్పల్ :**

గృహకార్మికుల యూనియన్ తెలంగాణ రాష్ట్ర (GUTS) మాంట్ఫోర్ట్ సోషల్ ఇనిస్టిట్యూట్, చర్చి కాలనీలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని బుధవారం జరుపుకుంది. యూనియన్లో నమోదు చేసుకున్న దాదాపు 600 మంది గృహ కార్మికులు వేడుకకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాంట్ఫోర్ట్ సోషల్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ బ్రోథర్ వర్గీస్ తేచనాత్, బ్రదర్ సుసాయి అలంగారం, గృహ కార్మికుల రాష్ట్ర కోఆర్డినేటర్ సీనియర్ లూర్దు మేరీ, హెచ్ఆర్ఎఫ్, సంధ్య, పీఓడబ్ల్యూ, సామాజిక కార్యకర్త, న్యాయవాది నరసింహులు, ఉష అందించారు.





మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అశోక్ నగర్ కాలనీలో నెలకొన్న భూగర్భ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా, సుమారు 17 లక్షల రూపాయల డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి.

**జయభేరి, ఉప్పల్**



## జననేతకు అభిమానుల శుభాకాంక్షల వెల్లువ

**జయభేరి, ఉప్పల్ :**

సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు అధికారులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసే నాయకుడికి ప్రజలు ఎప్పుడూ మద్దతు ఉంటుందని నా విజయంతో మరోమారు నిరూపితమైందన్నారు. మీ ప్రేమ, అభిమానాలు నాపై ఎప్పుడూ ఎలాగే ఉండి నాకు మద్దతుగా నిలవాలన్నారు.



## వచ్చే అసెంబ్లీ సెషన్ వరకు పూర్తిగా మారిపోవాలి


**జయభేరి, హైదరాబాద్**

వచ్చే అసెంబ్లీ సెషన్ వరకు పూర్తిగా మారిపోవాలని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ కార్యదర్శికి ఆదేశాలు ఇచ్చారు. త్వరలో పార్లమెంటులా అసెంబ్లీ మారాలని అయన అన్నారు. బుధవారం నాడు అయన అసెంబ్లీ, మండలిని నడుస్తూ తిరిగి పరిశీలించారు. అసెంబ్లీ,మండలి కలిపి ఒకే బిట్ లా కనిపించేలా మార్పులు చేయాలి. పార్కింగ్,ల్యాండ్ స్కేప్ ల కోసం త్వరలో చర్యలు తీసుకోవాలంటూ అధికారులకు ఆదేశాలిచ్చారు. పార్లమెంటును దృష్టిలో పెట్టుకుని పనులు చేయాలి. పార్లమెంటు వద్ద విజయ్ చౌక్ లా మార్పులు చేయాలి అంటూ రేవంత్ ఆదేశాలిచ్చారు.

## మాజీ మంత్రి మల్లారెడ్డిపై కేసు నమోదు

**జయభేరి, మేడ్చల్ :**

మాజీ మంత్రి మల్లారెడ్డిపై మేడ్చల్ జిల్లా షామీర్ పేట పోలిస్ స్టేషన్ లో ఎఫ్ ఐ ఆర్ నమోదు అయింది. మూడుచింతలపల్లి మండలం కేశవరం గ్రామంలోని 33,34,35 సర్వే నెంబర్ లోని 47 ఎకరాల 18 గుంటల గిరిజనుల భూమిని మాజీ మంత్రి మల్లారెడ్డి కబ్జా చేసారంటూ బాధితులు ఫిర్యాదు చేసారు. దాంతో పోలీసులు ఎస్సి, ఎస్టి, 420 కింద కేసులు నమోదు చేసారు. బాధితులు మంత్రి చామకూర మల్లారెడ్డి అని ఫిర్యాదులో పేర్కొన్నారు. కానీ పోలీసులు మాత్రం మల్లారెడ్డి అని ఎఫ్ ఐ ఆర్ లో పేర్కొనడంపై బాధితులు మండిపడుతున్నారు. అర్ధరాత్రి గిరిజనుల భూములు రిజిస్ట్రేషన్ చేసిన తహశిల్దార్ పై కూడా కేసు నమోదు చెయ్యాలని బాధితులు డిమాండ్ చేసారు.మల్లారెడ్డి బంధువు శ్రీనివాస్ రెడ్డి, కేశవాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ భర్త గోనె హరి మోహన్ రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా (డిసిఎంఎస్)జిల్లా సహకార సంఘం వైస్ చైర్మన్ శామీర్పేట్ మండల వ్యవసాయ సహకార సేవా సంఘం చైర్మన్ రామిడి మధుకర్ రెడ్డి శివుడు, స్నేహ రామిరెడ్డి, రామిడి లక్ష్మమ్మ, రామిడి నేహా రెడ్డిలపై శామీర్పేట్ పోలీస్ స్టేషన్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ 420 చీటింగ్ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.



## అప్పుల బాధతో దంపతుల ఆత్మహత్య

**జయభేరి, కైకలూరు**

ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంముదినేపల్లి మండలం విశ్వనాద్రి పాలెంలోఅప్పుల బాధ పడలేక భార్యాభర్తలు ఆత్మహత్య చేసుకున్నారు. విశ్వనాద్రిపాలెం కు చెందిన పరసా నాగబాబు (30) పరసా అనూష (25). ఇద్దరికి వారికి 2015లో వివాహం అయింది. ఇద్దరు పిల్లలున్నారు. అప్పుల బాధ పడలేకఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. కైకలూరు రూరల్ సీఐకృష్ణ కుమార్ ముదినేపల్లి ఎస్సై వెంకటే కుమార్ కేసును పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

## సాధ్యమైనంత మేర ప్రతి ఇంటి లోపల దోమల మందు పిచికారి చేయాలి

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కమీషనర్ ఇస్లావత్ నమ్మ ఆధ్వర్యంలో సానిటేషన్ అధికారుల, బిల్ కలెక్టర్, వార్డ్ ఆఫీసర్లుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. దోమల నివారణలో భాగంగా ఇప్పటికే నగర పరిధిలో ప్రతి డివిజన్ లో ఎలక్ట్రిక్ స్ప్రే మిషన్ ద్వారా ప్రతి ఇంటికి చేపట్టిన దోమల మందు పిచికారి పురోగతి అడిగి తెలుసుకోవడంతో పాటు ప్రజలు కూడా ఈ ప్రక్రియను స్వాగతిస్తుండటంతో సాధ్యమైనంత మేర త్వరిత గతిన నగరంలోని ప్రతి ఇంటి లోపల దోమల మందు పిచికారి చేయాలని అధికారులను ఆదేశించారు. 'చెరువుల్లోని గుర్రపుడెక్క వల్ల దోమల సమస్య రోజు రోజుకి పెరుగుతున్నందున డ్రోన్ టెక్నాలజీ సహాయంతో కెమికల్ లిక్విడ్తో చెరువులో దోమల నివారణకు యాంటీ లార్వా మందు పిచికారీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఆస్తిపన్నుతో పాటు ట్రేడ్లైసెన్సుల ఫీజులు కూడా వసూలు చేయడం, ట్రేడ్ లైసెన్సు రెన్యూవల్ తో పాటు అనుమతులు పొందని వ్యాపారుల కు లైసెన్సులు జారీచేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జ్యోతి, RO శ్రీనివాస్ రెడ్డి, AE బిక్షపతి, JAO సుమలత, బిల్ కలెక్టర్లు, వార్డ్ ఆఫీసర్లు, శానిటేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ భూములు కాపాడాల్సిన బాధ్యత అధికారులదే..

**జయభేరి, డిసెంబర్ 12:**

మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు, అదే విధంగా ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత అధికారులదే అని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని రెవెన్యూ అధికారులు,తహసీల్దార్ లతో కలెక్టర్ గౌతమ్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, ఆర్డీవోలు, జిల్లా లోని ఆయా మండలాల తహశీల్దార్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురి కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రస్తుతం ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఇతరుల్ స్వాధీనంలో ఉన్నట్లయితే వెంటనే నోటీసులు జారీ చేసి వాటిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు ఉన్నాయి అనే వివరాలను తెలుసుకొని వాటిని ఎవరైనా కబ్జా చేసినట్లయితే వెంటనే పోలీసు బలగాలతో సంబంధిత ప్రదేశంలో ప్రభుత్వ భూమి అని సూచించేలా బోర్డుతో పాటు కంచె ఏర్పాటు చేయాల్సిందిగా కలెక్టర్ తహశీల్దార్లకు సూచించారు. ఈ విషయంలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాలని ఇబ్బందులు తలెత్తకుండా ముందుస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో కబ్జాలు చేసిన వారు ఇబ్బందులకు గురి చేసినట్లయితే అధికారులు వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని రెవెన్యూ సంబంధిత అంశాలపై కలెక్టర్ గౌతమ్ తహశీల్దార్లు, అధికారులను పూర్తి వివరాలు అడిగి తెలుసుకొన్నారు. ప్రభుత్వ భూములు ఎక్కడ కబ్జాకు గురైనా వాటిని ఆక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని రెవెన్యూ అధికారులతో ప్రతి పదిహేను రోజులకోసారి అన్ని విషయాలపై సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆయా మండలాల తహశీల్దార్లు, అధికారులు పలు సమస్యలను జిల్లా కలెక్టర్ గౌతమ్ దృష్టికి తీసుకురాగా, సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు రాజేష్ కుమార్ శ్యామ్ ప్రకాశ్, జిల్లా లోని తహశీల్దార్లు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## చెరువులో పడి మహిళ మృతి

**జయభేరి, డిసెంబర్ 12:**

పశువులను మేపడానికి వెళ్లి ప్రమాదవశాత్తు తల్లీ కూతుళ్ళు కుంటలో పడిపోయారు. ఈ ప్రమాదంలో కూతురు మృతి చెందగా, తల్లి ప్రాణాలతో బయటపడింది. ఈ సంఘటన మేడ్చల్ జిల్లా శామిర్ పేట్ మండలం బొమ్మరాశి పేట గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మొలుగు కళమ్మ తన కూతురు కవితతో కలిసి పశువులను మేపడానికి వెళ్లారు. మధ్యాహ్నం కావస్తుండడంతో పశువులకు నీళ్లు తాగించడానికి సమీపంలో గల అబ్బన్న కుంట వద్దకు వెళ్లి ప్రమాద వశాత్తు కుంటలో పడిపోయారు. విషయం తెలుసుకున్న కళమ్మ భర్త అక్కడకు చేరుకుని అల్లుని సహాయం తో భార్యను కాపడగా, కూతురు నీట మునిగి మృతి చెందారు. కవిత తండ్రి స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు శామిర్ పేట్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

jayabheridaily.com
ప్రభాత
జయభేరి



## తెలంగాణలో రాగల రెండ్రోజులు చలితీవ్రత అధికం: వాతావరణశాఖ

**జయభేరి, హైదరాబాద్:**

తెలంగాణపై చలిపులి పంజా విసురుతోంది. పగటిపూట ఉష్ణోగ్రతలు కూడా పడిపోతున్నాయి. రాష్ట్రంలో చలి తీవ్రత క్రమంగా పెరుగుతోందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాగల రెండు, మూడు రోజులు చలి తీవ్రత అధికంగా ఉంటుందని తెలిపింది. ఆ తరువాత సాధారణ స్థితికి వచ్చే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారిణి శ్రావణి తెలిపారు. డిసెంబరు ఆఖరి వారం నుంచి చలి తీవ్రత పెరగడంతో పాటు శీతల గాలులు వీస్తాయన్నారు. ''రాత్రిపూట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఒక డిగ్రీ తక్కువగా నమోదవుతోంది. హైదరాబాద్, శివారు ప్రాంతాల్లో 12 నుంచి 13 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాష్ట్రంలో అత్యల్పంగా మెదక్ జిల్లాలో 12.5 డిగ్రీల ఉష్ణోగ్రత, అత్యధికంగా భద్రాద్రి కొత్తగూడెంలో 18 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. పగటి పూట ఉష్ణోగ్రతలు సగటున 28 నుంచి 31 డిగ్రీల మధ్య ఉంటున్నాయి. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 31 డిగ్రీలు, అత్యల్పంగా 28 నుంచి 29 డిగ్రీల మధ్య హైదరాబాద్, శివారు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రెండ్రోజులుగా కిందిస్థాయి నుంచి తూర్పు దిశగా బలమైన గాలులు వీస్తున్నాయి. మరో రెండ్రోజులు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశముంది'' అని వాతావరణశాఖ అధికారిణి శ్రావణి తెలిపారు.



## వైకుఠ ఏకదశి బారి ఏర్పాట్లు

**జయభేరి, ఘట్ కేసర్ :**

పోచారం మున్సిపల్ పరిధిలోని యంనం పెట్ బునీల సమేత రంగనాయక స్వామి వెంకటేశ్వర స్వామి ఆలయం లో ఈనెల 23వ తేదీన జరిగే వైకుఠ ఏకదశి ఎర్పాట్ల గురించి ఎర్పాటు చేసిన సమావేశం లో పాల్గొన్న చైర్మెన్ బోయపల్లి కొండల్ రెడ్డి. పోచారం మున్సిపల్ పరిధిలోని యంనం పెట్ బునీల సమేత రంగనాయక స్వామి వెంకటేశ్వర స్వామి ఆలయం లో ఈనెల 23వ తేదీన జరిగే వైకుఠ ఏకదశి ఎర్పాట్ల గురించి బుధవారం ఎర్పాటు చేసిన సమావేశం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి మాట్లాడుతూ.. ఈసారి కూడా మన మున్సిపల్ నుండి బారికెడ్లు శానిటేషన్, మంచి నీరు, టాయిలెట్స్ తదితర సౌకర్యాలు కల్పిస్తున్నామని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగా కుండా అన్ని ఏర్పట్లూ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ రేద్య నాయక్, కమిషనర్ పశ్య వేమన రెడ్డి, ఆలయ ఈవో భాగ్య లక్ష్మి, నాయకులు నాగ్రి కాషయ్య, పొలగోని రాజేష్ గౌడ్, మీసాల రాజేష్, బొక్క బుచ్చి రెడ్డి, రేగు శివ లింగం, రవికాంత్ అశోక్, సగ్గు రవీందర్, చంద్ర రెడ్డి, రామ కృష్ణ చారి, M. శ్రీనివాస్, ఆలయ సిబ్బంది, మున్సిపల్ అధికారులు తదతరులు పాల్గొన్నారు.





## ఐదేళ్లూ ప్రజల తోడై ఉంటా..

- గెలుపు గెలుపే, ఓటమి ఓటమే.. 2002లో ప్రజా జీవితంలోకి వచ్చా
- ఈ ఐదేళ్లు ప్రజలతోనే ఉంటా.. స్పష్టం చేసిన ఈటల

**జయభేరి, తూప్రాన్ :**

కెసిఆర్ అంతటి నియంత పైన పోటీ చేయడం అంత చిన్న విషయం కాదని, దానికి చాలా సాహసం ధైర్యం కావాలని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. తూప్రాన్ లోని స్థానిక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేసిన ఆయన గెలిచిన ఓడిన తాను ప్రజలతోనే నిరంతరం ఉంటానని, 2002 నుండి తాను రాజకీయాల్లో ఉన్నానని, సాధారణ ప్రజలను విడిచి తాను ఉండలేనని తెలిపారు. కార్యకర్తలు, ప్రజలు గజ్వేల్ నియోజకవర్గం లో ఓట్లతో తన పై చూపెట్టిన అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయమంటే ఒక్క రోజుతో అయిపోయేది కాదని నిరంతరం ప్రజలతోనే ఉన్నప్పుడే విజయాలు సొంతమవుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఏదేమైనా గెలుపు గెలుపేనని, ఓటమి ఓటమేనని గెలిచినవారు ప్రజలకు చేయాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్రం అత్యధిక అప్పులతో కూనరిల్లిపోయిందని, సంక్షేమ పథకాలను, అభివృద్ధిని సమతూకంగా గెలిచిన ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లాలని ఈటెల రాజేందర్ కోరారు. కెసిఆర్ ప్రజలకు ఉపయోగపడని పైగా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే అనేక పథకాలను అమలు చేస్తూ ఉంటే ఆర్థిక మంత్రిగా తాను వద్దని చెప్పానని, వినకుండా నిరుద్యోగ భృతి ఇవ్వకుండా తప్పించుకున్నాడని చెప్పారు. దళిత బంధు పథకాన్ని కనీసం గజ్వేల్ ప్రజలకు కూడా ఇవ్వలేదని వాపోయారు. తాను తెలంగాణ ఆర్థిక శాఖ మంత్రిగా పని చేశానని ఆ అనుభవంతోనే ఈ విషయాలన్నీ చెబుతున్నానని తెలియజేశారు. ఈ సందర్భంగా తూప్రాన్ పట్టణం, మండలంలోని కార్యకర్తలు పెద్ద ఎత్తున సభకు విచ్చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రపతి రాకకు ముందస్తు ఏర్పాట్లు

**జయభేరి, డిసెంబర్ 12:**



భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిదికై ఈనెల 18న హైదరాబాద్ రానున్న నేపథ్యంలో మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలోని అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, అదేవిధంగా ఆయా శాఖల అధికారులు వారికి అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. రాష్ట్రపతి రాక నేపథ్యంలో డిసిపి శబరీష్ , అదనపు కలెక్టర్ విజయేంద్ర రెడ్డి తో కలిసి జిల్లాలోని ఆయా శాఖల అధికారులతో మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ.. ఈనెల 18,న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిదికి హైదరాబాద్ కి రానున్నారని తెలిపారు. రాష్ట్రపతి ప్రత్యేక విమానంలో హకీంపేట ఎయిర్ పోర్టుకు ముందుగా చేరుకుంటారని అక్కడ నుంచి బొల్లారంకు రోడ్డు మార్గం ద్వారా వెళ్తారని కలెక్టర్, అధికారులకు వివరించారు. ఈ నేపథ్యంలో హకీంపేట ఎయిర్ పోర్టులో రాష్ట్రపతి రాక సందర్భంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. రాష్ట్రపతి శీతాకాల విడిదికి వస్తున్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా అధికార యంత్రాంగం అవసరమైన జాగ్రత్తలు, చర్యలు తీసుకోవాలని అలాగే తిరిగి వెళ్ళే వరకు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డిసిపి శబరీష్ , జిల్లా అదనపు కలెక్టర్ విజయేంద్రరెడ్డి, తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, ఆర్డీవోలు రాజేష్ కుమార్ శ్యామ్ ప్రకాశ్, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలి

**జయభేరి, డిసెంబర్ 12:**



మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలని మేడ్చల్ జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి కోరారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మూడు చింతల పల్లి మండలం కొల్తూర్ గ్రామంలోని బాలికల పాఠశాలలో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బాలల హక్కుల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా సంక్షేమ అధికారి కృష్ణా రెడ్డి, మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయ కర్త ప్రియాంక హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బాల్య వివాహాలు,జరిపితే మరియు బాల కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తే చైల్డ్ లైన్ లేదా సఖి సెంటర్ హెల్ప్ లైన్ నెంబర్ 100, 181, 1098, 14567 లకు సమాచారం అందించాలని సూచించారు. అంతేకాక మహిళలపై జరుగుతున్న అరాచకాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్ట్ వాసవి, సవిత ఫైనాన్సియల్ లిటరసీ స్పెషలిస్ట్ శ్రావణి, కొల్తూర్ సర్పంచ్ నల్ల శిల్ప, మహిళా సాధికారత బృందం సభ్యులతో పాటు పాఠశాల అధ్యాపక బృందం మరియు అంగన్ వాడి సూపర్ వైజర్స్, టీచర్లు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ అవినీతి నిర్మూలన దినోత్సవంపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

- సీసీఆర్ జోనల్ సెక్రెటరీ అశోక్ కుమార్ కాకర్ల

**జయభేరి, మేడిపల్లి :**




అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవ వారోత్సవాల (ఇంటర్నేషనల్ యాంటీ కరప్షన్ డే డిసెంబరు 9వ తేది నుండి డిసెంబరు 15 వ తేదీ వరకు) సందర్భంగా కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ (CCR) అధ్వర్యంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఓకే రోజు పెద్ద ఎత్తున అవినీతి నిరోధక వారోత్సవాల నిర్వహిస్తున్నామని అందులో భాగంగా తెలంగాణ కేంద్ర అవినీతి నిరోధక శాఖ కార్యాలయాలలో అధికారులను కలసి ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద అవినీతి నిరోధక శాఖా అధికారుల ఫోన్ నెంబర్లు ప్రజలకు తెలిసేలా బోర్డులు ఏర్పాటు చేయాలి. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం టోల్ ఫ్రీ 1064 నెంబర్ ఉపయోగించే విధంగా అవగాహన కల్పించాలని కోరడం జరిగింది. ప్రభుత్వ కార్యాలయాలు అలాగే ఇతర శాఖలలో ప్రజలకు న్యాయమైన సేవ చేయాలనీ అవినీతి తావు లేకుండా ప్రజలకు నిస్వార్థంగా సేవలు పొందేలా చూడాలని అలాగే అవినీతి చేస్తూ పట్టు బడిన అధికారులను కటినంగా శిక్షించి వారిని పూర్తిగా విధుల నుండి తొలగించి పింఛన్ రాకుండా చట్టాలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు వినతిపత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశోక్ కుమార్ కాకర్ల, మణికంఠ, కొట్టు మల్లేశ్వర రావు, పన్నాల రాము, N S కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ సర్కిల్ పెండింగ్ పనులను వెంటనే ప్రారంభించాలి



**జయభేరి, ఉప్పల్ :**

చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో పెండింగ్ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇంజనీరింగ్ విభాగం EE నాగేందర్, DE నిఖిల్ రెడ్డి, AE రాజ్ కుమార్ లతో ఎన్నికల ముందు ప్రారంభించిన సుమారు ఐదు కోట్ల పనులను, పెండింగ్ పనుల వివరాలు తెలుసుకుని, ఎన్నికల కోడ్ వల్ల ఆగిన పనులను వెంటనే కాంట్రాక్టర్లతో త్వరితగతిన ప్రారంభించాలని కోరడం జరిగింది. పనులు జరిగే సమయంలో అధికారులు కచ్చితంగా పర్యవేక్షించాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, పనులను పూర్తి చేసే విధంగా చూడాలని అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు, నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు పల్లె నర్సింగ్ రావు, ఎద్దుల కొండల రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకుండా జగన్ మొదలగు వారు పాల్గొన్నారు.

## భట్టి విక్రమార్కకు ప్రజాభవన్

**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 13**

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రగతి భవన్ను ప్రజా భవన్గా పేరు మార్చిన ప్రభుత్వం ఇప్పుడు మరో సంచలన నిర్మయం తీసుకుంది. డిప్యూటీ సీఎంగా ఉన్న మల్లు భట్టి విక్రమార్కకు ఆ భవనాన్ని అధికారిక నివాసంగా కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది

## పేదలకు ఇళ్ల కేటాయింపుపై తెలంగాణ ప్రభుత్వం ఫోకస్

**జయభేరి, హైదరాబాద్**

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చేలా కార్యాచరణ వుంటుందని గృహ నిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి అన్నారు. బుధవారం అయన పేదలకు ఇళ్ల కేటాయింపుపై సమీక్ష నిర్వహించారు. ఇండ్ల నిర్మాణానికి 3, 4 నమూనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. గృహ నిర్మాణ సంస్థ పునరుద్ధరణకు ఆదేశాలు ఇచ్చారు. ప్రస్తుతం రోడ్లు, భవనాల శాఖలో గృహనిర్మాణ శాఖ వుంది. ఇతర శాఖల నుంచి సిబ్బందిని తీసుకోవాలని నిర్ణయించారు. ఇందిరమ్మ ఇళ్లపై త్వరలోనే సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించనున్నారు. సీఎం సమీక్ష తర్వాత ఇండ్ల నిర్మాణానికి విధివిధానాలు ఖరారు చేస్తామని మంత్రి వెల్లడించారు.

## డ్రగ్స్ పై ఉక్కుపాదం

**జయభేరి, హైదరాబాద్**

హైదరాబాద్ పోలీసింగ్ లో అనేక సవాళ్లు వున్నాయి. డ్రగ్స్ లాంటి సమాజానికి హాని చేసే వాటిని నిర్మూలించుకుంటూ ముందుకు వెళ్తానని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బుధవారం అయన బాధ్యతలు స్వీకరించారు. సీపీ మాట్లాడుతూ క్విక్ రెస్పాన్స్ అనేది చాలా కీలకం.. ప్రజలకు త్వరగా సాయం చేయాలన్నది మా పోలీసు కర్తవ్యం. ర్యాగింగ్ ను సహించేది లేదు. షీ టీమ్స్ ను మరింత బలోపేతం చేస్తాం. హైదరాబాద్ను డ్రగ్స్ రహిత సిటీగా మారుస్తాం.. సైబరాబాద్ , రాచకొండ కమిషనర్లతో కోఆర్డినేట్ చేసుకుంటూ డ్రగ్స్ ను నిర్మూలిస్తామని అన్నారు.

## అత్యంత పకడ్బందీగా అయోధ్య

**జయభేరి, లక్నో, డిసెంబర్ 13 :**

హిందువులంతా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న అయోధ్య రామ మందిర నిర్మాణం దాదాపు పూర్తయింది. వచ్చే నెలలో సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ కూడా జరగనుంది. రామమందిరానికి సంబంధించిన ఓ ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. మరో వెయ్యేళ్ల వరకూ మందిరానికి మరమ్మతులు అవసరం లేనంత పటిష్టంగా నిర్మాణం జరుపుతున్నారు. భూకంపాలను సైతం తట్టుకునే విధంగా ఈ ఆలయాన్ని నిర్మిస్తున్నారు. 6.5 తీవ్రతలో భూకంపం సంభవించినా అయోధ్య మందిరానికి ఎలాంటి నష్టం వాటిల్లదు. యాభై అడుగుల లోతు నుంచి మందిర స్తంభాలను తవ్వి నిర్మాణం చేపట్టారు. భారీ రాళ్లు, సిమెంట్ తదితరాలను చేర్చి వెడల్పయిన స్తంభాలతో ఈ కట్టడాన్ని రూపొందించారు. పునాదిలో ఎక్కడా స్టీల్ కానీ ఇనుము కానీ వాడకపోవడం విశేషం. రామమందిర నిర్మాణాన్ని 2.7 ఎకరాల్లో చేపడుతున్నారు. 57,400 చదరపు అడుగుల విస్తీర్ణంలో... 360 అడుగుల పొడుగు, 235 అడుగుల వెడల్పు, 161 అడుగుల ఎత్తుతో నిర్మాణం రూపుదిద్దుకొంటోంది. మూడంతస్తులలో జరుగుతున్న ఈ మహత్తర నిర్మాణానికి 1800 కోట్ల రూపాయలు ఖర్చవుతాయని అంచనా. విరాళాల రూపంలో 2300 కోట్ల పైచిలుకు మొత్తం వసూలు కావడం గమనార్హం. వచ్చే ఏడాది జనవరి 22న సీతారాముల విగ్రహ ప్రతిష్ట జరగనుంది. ప్రధాని నరేంద్ర మోదీతో పాటు దేశంలోని చాలామంది సెలబ్రిటీలు ఈ వేడుకకు హాజరు కానున్నారు.


## భార్య బాధ తట్టుకోలేకపోతున్నా

**జయభేరి, న్యూఢిల్లీ, డిసెంబర్ 13 ;**

తన భార్య పెడుతున్న హింసను తట్టుకోలేకపోతున్నానని, తనకు విడాకులు ఇప్పించాలని ఓ మాజీ ముఖ్యమంత్రి చేసిన విన్నపాన్ని... ఢిల్లీ హైకోర్టు కొట్టి వేసింది. ఆమె వేధిస్తోందనడానికి తగిన ఆధారాల్లేవని, ఇద్దరూ కలిసి బతకాల్సిందేనని తేల్చి చెప్పింది. ఆ మాజీ ముఖ్యమంత్రి మరెవరో కాదు.. కశ్మీర్లో ప్రముఖ పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు ఒమర్ అబ్దుల్లా. ఆయన తండ్రి ఫరూక్ అబ్దుల్లా కూడా చాలాకాలం కశ్మీర్ ముఖ్యమంత్రిగా పనిచేసిన సంగతి తెలిసిందే. తన భార్య పాయల్ అబ్దుల్లా తనను హింసిస్తోందని ట్రయల్ కోర్టులో ఒమర్ విడాకులకు అప్లయ్ చేశారు. 1994లో వారిద్దరికీ పెళ్లయింది. ఆ జంటకు ఇద్దరు అబ్బాయిలు కూడా ఉన్నారు. తమ మధ్య దూరం పెరిగిందని, 2007 నుంచి దాంపత్య సంబంధం కూడా లేదని ఒమర్ కోర్టుకు విన్నవించారు. 2009 నుంచి వారిద్దరూ విడిగా ఉంటున్నారు. పాయల్, ఒమర్ను వేధిస్తోందనడానికితగిన ఆధారాల్లేవని 2016లో ట్రయల్ కోర్టు విడాకులను తిరస్కరించింది. దీంతో ఒమర్ ఢిల్లీ కోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ట్రయల్ కోర్టు తీర్పును సమర్థిస్తూ, ఒమర్ పాయల్ జంటకు విడాకులు మంజూరు చేయలేమని ఢిల్లీ హైకోర్టు కూడా తేల్చి చెప్పింది.

## స్వామి ఆశీస్సులతో త్వరగా కోలుకోవాలి

- తెలంగాణ జాతిపిత కెసిఆర్



**జయభేరి, ఉప్పల్ :**

సోమాజీ గూడ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుని పరామర్శించిన సందర్భాన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, కేటీఆర్ తో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో త్వరగా కోలుకోవాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ , డివిజన్ అధ్యక్షుడు పల్లె నర్సింగరావు, ఎద్దుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్ మొదలగువారు ఉన్నారు.

జయభేరి సినిమా



# మనసుదోచేలా ఓ మై బేబీ..

మహేశ్‌బాబు 'గుంటూరుకారం' సినిమా ప్రమోషన్ మొదలుపెట్టినప్పట్నుంచీ విడుదలవుతున్న ప్రతి అప్‌డేట్‌కీ సినిమాపై అంచనాలు అంతకంతకూ పెరుగుతూనే ఉన్నాయి. విడుదలైన మొదటి టీజర్‌కీ, తొలి గీతానికీ ప్రేక్షకుల్లో అద్భుతమైన స్పందన కనిపించింది. ఈ బుధవారం ఈ సినిమాకు సంబంధించిన రెండో పాటను చిత్రబృందం విడుదల చేసింది. 'ఓ మై బేబీ..' అంటూ సాగిన ఈ గీతాన్ని రామజోగయ్యశాస్త్రి రాయగా, తమన్ స్వరపరిచారు. శిల్పారావు ఆలపించారు. మహేశ్‌బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్‌ల మ్యాజిక్ కోసం ఎదురు చూసేలా ఈ పాటలు ఉన్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈ చిత్రం విడుదల కానుంది. హారికహాసిని క్రియేషన్స్ పతాకంపై సూర్యదేవర రాధాకృష్ణ నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల, మీనాక్షి చౌదరి కథానాయికలు. రమ్యకృష్ణ, ప్రకాశ్‌రాజ్ ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: మనోజ్ పరమహంస.



# అడివి శేష్.. శృతి హాసన్ పాన్‌ఇండియా యాక్షన్ డ్రామా

ఈ సీజన్లో బిగ్గెస్ట్ మూవీ అనౌన్స్మెంట్ ఇప్పుడే రావడంతో క్రిస్మస్ ముందుగానే వచ్చింది. సూపర్ స్టార్స్ అడివి శేష్, శృతి హాసన్ మెగా పాన్‌ఇండియా యాక్షన్ డ్రామాలో నటించబోతున్నారని మేకర్స్ మంగళవారం అనౌన్స్ చేశారు. అడివి శేష్ 2022లో చేసిన మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ బయోపిక్ 'మేజర్' బ్లాక్ బస్టర్ విజయంతో దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది. ఇప్పుడు చేస్తున్న ఇంకా టైటిల్ రివిల్ చేయని ఈ మ్యాసివ్ ప్రాజెక్ట్ అడివి శేష్ కు రెండో స్ట్రయిట్ హిందీ మూవీ కానుంది. ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ప్రాజెక్ట్కి సంబంధించిన ముఖ్యమైన వివరాలు, క్యారెక్టర్ పోస్టర్లు, టైటిల్ తో సహా సినిమాకి సంబధించిన కీలకమైన విషయాలని రాబోయే రోజుల్లో ప్రేక్షకులకు పరిచయం చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ మెగా ప్రాజెక్ట్ని అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. యునైటెడ్ స్టేట్స్లో పుట్టి పెరిగిన షానెల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు. అడివి శేష్ 'క్షణం', 'గూఢచారి' తో సహా పలు తెలుగు బ్లాక్బస్టర్లకు గతంలో డీవోపీగా పనిచేసిన షానీల్ కు దర్శకుడిగా ఇది తొలి చిత్రం. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్కు అధికారికంగా ఎంపికైన 'లైలా' అనే ప్రశంసలు పొందిన షార్ట్ ఫిల్మ్ కు ఆయన దర్శకత్వం వహించారు. "సినిమాలోని ప్రతి ఫ్రేమ్, డైలాగ్, సన్నివేశాన్ని హిందీతో పాటు తెలుగులో విడివిడిగా చిత్రీకరిస్తున్నాం. ప్రతి భాష సాంస్కృతిక ప్రత్యేకత బట్టి దీనిని విభిన్నంగా ట్రీట్ చేస్తున్నాం" అని మేకర్స్ అనౌన్స్మెంట్ లో ధృవీకరించారు. ఈ చిత్రానికి సునీల్ నారంగ్ సహనిర్మాత. అడివి శేష్, షానీల్ డియో కలిసి కథ, స్క్రీన్ ప్లే సమకూర్చారు. ప్రాజెక్ట్ గురించిన మరిన్ని వివరాలు త్వరలో మేకర్స్ తెలియజేస్తారు.

# ఎన్టీఆర్‌తో జతకట్టాలనుంది

'యానిమల్' సినిమా విషయంలో రష్మిక పేరు ఎంత వినిపిస్తుందో, అందులో ఓ చిన్న పాత్ర చేసిన త్రిప్తి డిమ్రీ పేరు కూడా అంతే వినిపిస్తుంది. అందులో జోయాగా అందర్నీ ఆకట్టుకుంది త్రిప్తి. విశేషం, విచిత్రం ఏంటంటే.. తాజాగా ఇండియన్ మూవీ డేటాబేస్(ఐఎండీబీ) విడుదల చేసిన మోస్ట్ పాపులర్ హీరోయిన్ల లిస్ట్‌లో త్రిప్తి మొదటి స్థానంలో నిలిచింది. దాంతో ఈ అమ్మాయి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ అయ్యింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికరమైన విషయాలు చెప్పింది త్రిప్తి. ''యానిమల్'కి ముందు నా ఫాలోయర్స్ లక్షమంది. ఇప్పుడు 36లక్షలమంది. ఈ సినిమా విడుదలకు ముందు నా పాత్ర విషయంలో ఆడియన్స్ స్పందన ఎలా ఉంటుందో అని భయం ఉండేది. నిద్రకూడా పట్టేదికాదు. ఇప్పుడు అందరూ మెచ్చుకుంటుంటే ఆనందంగా ఉంది' అని చెప్పుకొచ్చింది త్రిప్తి. సౌత్ సినిమాల్లో అవకాశాల గురించి మాట్లాడుతూ ''యానిమల్' తర్వాత నేను కొన్ని సౌత్ సినిమాలకు సైన్ చేశానని రూమర్లు వినిపిస్తున్నాయి. వాటిని నమ్మొద్దు. నేను ఏ సౌత్ సినిమాకూ ఓ.కే చెప్పలేదు. అయితే, నాకు సౌత్ సినిమాలు చేయాలని బలంగా ఉంది. ముఖ్యంగా ఎన్టీయార్‌తో నటించాలని ఉంది. ఆ అవకాశం కోసం ఎదురుచూస్తున్నాజ' అంటూ మనసులోమాట బయటపెట్టేసింది త్రిప్తి డిమ్రీ.



# 'హనుమాన్' థియేట్రికల్ ట్రైలర్

హనుమాన్ ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ, అలాగే ఇది ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ ఫస్ట్ ఇన్స్టాల్ మెంట్. అన్ని మాధ్యమాల్లో వైరల్గా మారిన టీజర్తో సినిమాకు నేషనల్ లెవల్ క్రేజ్ ఏర్పడింది. మేకర్స్ ఇప్పటివరకు విడుదల చేసిన మూడు పాటలకు అద్భుతమైన స్పందన వచ్చింది. ఆల్బమ్లో డిఫరెంట్ స్టయిల్ పాటలు వున్నాయి. తేజ సజ్జ నటించిన ఈ మోస్ట్ ఎవైటెడ్ మూవీ థియేట్రికల్ ట్రైలర్కి సంబంధించిన అప్డేట్ ఇచ్చారు మేకర్స్. 'హనుమాన్' ట్రైలర్ను డిసెంబర్ 19న విడుదల చేయనున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. ట్రైలర్ పోస్టర్ హీరో కళ్ళు మూసుకుని దేవుడిని ప్రార్థిస్తూ కనిపించారు, అతని వెనుక భారీ హనుమాన్ విగ్రహం ఉంది. అంజనాద్రి ఫాంటసీ ప్రపంచంలోకి తీసుకెళ్లబోతున్న ఈ ట్రైలర్ కోసం యావత్ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ప్రైమ్షో ఎంటర్టైన్మెంట్పై కె నిరంజన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్గా అస్రిన్ రెడ్డి, లైన్ ప్రొడ్యూసర్గా వెంకట్ కుమార్ జెట్టి, అసోసియేట్ ప్రొడ్యూసర్గా కుశాల్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. గౌరహరి, అనుదీప్ దేవ్, కృష్ణ సౌరభ్ త్రయం సంగీతం అందించారు. ఈ మాగ్నమ్ ఓపస్కి సినిమాటోగ్రఫీ శివేంద్ర. ప్రొడక్షన్ డిజైనర్ శ్రీనాగేంద్ర తంగాల. అమృత అయ్యర్ కథానాయికగా నటిస్తుండగా, వినయ్ రాయ్ విలన్ గా కనిపించనున్నారు. వరలక్ష్మి శరత్కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. హనుమాన్ జనవరి 12, 2024న తెలుగు, హిందీ, మరాఠీ, తమిళం, కన్నడ, మలయాళం, ఇంగ్లీష్, స్పానిష్, కొరియన్, చైనీస్, జపనీస్తో సహా పలు భారతీయ భాషల్లో పాన్ వరల్డ్ విడుదల కానుంది.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com